# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 293 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 18 అక్టోబర్ 2025


అరుణ ఫర్టిలైజర్స్ సందర్శన నేషనల్ ఫర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిధులు


3లో

కోటా కోసం పోరుబాట.. నేడే బీసీల బంద్


2లో

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు


**తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం**

**2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం**

**భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం**

**వాషింగ్టన్,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది.

మిగతా2లో...



## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు**

**భారీగా ఆయుధాలు అప్పగింత**

**వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం**



**రాయపూర్,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 మిగతా2లో...

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

**బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్**

**బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే**

**దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**

**బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి**



**ఖమ్మం,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేష న్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మిగతా2లో...

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం


2లో

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు**

**గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా**


2లో


2లో

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

**- ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి**

**హైదరాబాద్, 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించ నున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు మిగతా2లో...

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

**వందరోజుల ప్రణాళిక అమలుపై సమీక్ష**

**జాలర్లకు మేలు చేసే నిర్ణయాలపై పవన్ ఆరా**



**అమరావతి,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారుల జీవితాల్లో మెరుగైన మార్పులు తీసుకు రావడానికి కృషి చేస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.. మత్స్య సంపద పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలపై శుక్రవారం) పవన్ కల్యాణ్ మిగతా2లో...

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

- పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
- రాష్టానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను మిగతా2లో...

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

**- సీసీఐ ద్వారా క్వింటాల్ పత్తి రూ.8,110కు కొనుగోలు**

**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో

మిగతా2లో...



## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

**- ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్**

**హైదరాబాద్,17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెళి ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్ మిగతా2లో...

## భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**- ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత**



2లో

# గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి. పెరోల్ ఫీజుపై అమెరికా సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీస్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో కొన్నిరకాల వలసదారులకు అవసరమయ్యే పెరోల్ ఫీజును 1,000 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. వీసా లేదా ఇతర అధికారిక పత్రాలు లేకుండా అమెరికాలో ప్రవేశించడానికి, ఉండటానికి పెరోల్ అనేది తాత్కాలిక అనుమతి. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే దీనిపై విదేశీయులను అమెరికాలోకి అనుమతిస్తారు. ఇటీవల ట్రంప్ ప్రవేశపెట్టిన బిగ్ బ్యూటిఫుల్ బిల్లులో ఈ పెరోల్ ఫీజును తప్పనిసరి చేశారు. ప్రస్తుతం దీని ఆధారంగా అమెరికాలోకి ప్రవేశించాలంటే విదేశీయులు 1,000 డాలర్ల పెరోల్ రుసుమును చెల్లించాలి. వీటిలో ప్రారంభ పెరోల్, రీ-పెరోల్, పెరోల్ ఇన్ ప్లేస్ లేదా డీహెచ్ఎస్ కస్టడీ నుంచి పెరోల్ వంటివి ఉంటాయి. ఈ రుసుము ఇప్పటికే ఉన్న ఏదైనా ఇతర ఇమిగ్రేషన్ సర్వీస్ ఫైలింగ్ లేదా బయోమెట్రిక్ రుసుముకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇమిగ్రేషన్ అధికారులు సూచించిన సమయం లోపు ఈ రుసుమును చెల్లిస్తేనే పెరోల్ పొందడానికి అనుమతినిస్తారు. ఈ తరహా ఆంక్షలపై ఎన్నారైలు మండిపడుతున్నారు.

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

(మొదటి పేజీ తరువాయి)

రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# కోటా కోసం పోరుబాట.. నేడే బీసీల బంద్

- 42% రిజర్వేషన్ సాధనకు 'బంద్ ఫర్ జస్టిస్'
- విజయవంతం చేయాలని బీసీ జేఏసీ పిలుపు
- ఇప్పటికే పార్టీలు, కుల, ప్రజాసంఘాల మద్దతు
- బీసీ కోటా కోసం సీపీఎం రాజ్‌భవన్ ముట్టడి
- బంద్‌కు మద్దతుగా ఆటో ర్యాలీ

**హైదరాబాద్,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్త బీసీ బంద్‌కు అంతా సిద్ధమయ్యారు. అఖిలపక్షాలు మద్దతు తెలిపాయి. కుల, ప్రజాసంఘాలు సంఘీభావంగా నిలిచాయి. బంద్ విజయవంతం కోసం ఊరూరా బీసీ ప్రతినిధులు ప్రచారం నిర్వహించారు. బంద్‌లో పాల్గొనాల్సిందిగా రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం మరింత ఊపునిచ్చినట్టయింది. దీంతో శనివారం నిర్వహించనున్న బంద్ వాతావరణం శుక్రవారం నుంచే కనిపించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట బీసీ సంఘాల జేఏసీ శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్ పిలుపుతో సకలజనుల మద్దతు వెల్లువెత్తుతున్నది. బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించగా, సుప్రీంకోర్టులో సర్కార్‌కు చుక్కెదురైంది.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎలాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టీ జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు.

## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. శనివారం జరిగే తెలంగాణ బంద్‌లో పార్టీలు, సంఘాలకు అతీతంగా శ్రేణులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

- 26మంది కొత్త మంత్రుల ప్రమాణం
- క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజాకు చోటు



**గాంధీనగర్,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం 26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా ప్రక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**హైదరాబాద్,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## ఉప్పాడ మత్స్యకారుల జీవితాల్లో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

తన క్యాంపు కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో పాటు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎంఎఫ్ఆర్ఐ), విశాఖపట్నం శాస్త్రవేత్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై పవన్ కల్యాణ్ చర్చించారు. మత్స్యకారుల్లో చేపల వేట సామర్థ్యాన్ని మరింత పెంపొందించడానికి గల అవకాశాలు, మత్స్యకారులకు అదనపు ఆదాయం సముపార్జనకు తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల కాకినాడ పర్యటన సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులు తమ సమస్యలని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి వందరోజుల ప్రణాళిక చేపట్టారు. ఈ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యలపై ఈ సమీక్షలో చర్చించారు. ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతోపాటు వారి జీవనోపాధిని మెరుగుపర్చేందుకు ఉన్న అవకాశాలని అన్వేషించాలని సూచించారు. ముఖ్యంగా చేపల వేటలో మెలకువలు నేర్పడం, నైపుణ్యం పెంచడంతోపాటు తగిన సౌకర్యాల కల్పనపైనా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశర చేశారు. వీటితోపాటు మత్స్య సంపదను పెంపొందించడం, తదితర అంశాలపై విశాఖపట్నం సీఎంఎఫ్ఆర్ఐ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జోయ్ కె. కిజాకుడాన్ సలహాలు, సూచనలు తీసుకున్నారు. యన సూచనలను అమలు చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌కి పవన్ కల్యాణ్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ, మత్స్య శాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ బిందు మాధవ్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

# అటవీ అధికారులపై గిరిజనుల దాడి

**భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

# పశువుల సంతకు సంబంధించిన భూమి శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానానికి చెందినదే....

**ప్రత్యేక చొరవ చూపించిన అర్చకులు భక్తులు ..**

**సంతోషం వ్యక్తం చేస్తున్న పరకాల ప్రజలు..**

**పరకాల, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ శైవక్షేత్రం శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానమునకు సంక్రమించిన స్థలము దేవస్థానమునకు ప్రక్కనే సర్వేనెంబరు 991, 4ఎకరముల 11 గుంటల స్థలం ఉంది ఇట్టి స్థలాన్ని అట్టి అర్చకులు, భక్తులు, నాయకులు దేవాదాయశాఖ కలిసి 1982 నుండి ఉన్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించిగా రికార్డులను పరిశీలించి గత 6నెలల క్రితం అప్పటి వరకు జరిగిన వాదోపవాదములను పునః పరిశీలించి న్యాయం వెలువరించాలని అడిషనల్ కలెక్టర్ హనుమకొండని ఆదేశించారు. హైకోర్టు ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ హనుమకొండ పలు దఫాలుగా విచారణ జరిపి రికార్డులన్నింటినీ పరిశీలించి ఈ స్థలం శ్రీకుంకుమేశ్వర స్వామి వారిదేనని తీర్పు ఇవ్వడము జరిగింది. 2006 నుండి పరకాల మున్సిపాలిటీ వారు దేవస్థానము వారి నుండి స్థలాన్ని లీజు తీసుకొని పశువుల సంత నిర్వహిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దేవస్థానం చైర్మన్గా వ్యవహరించిన గందే వెంకటేశ్వర్లు కుంకుమేశ్వర స్వామికి సంబంధించిన నాలుగు ఎకరాల భూ వ్యవహారంపై పలుసార్లు ప్రస్తావిస్తూ దేవదాయ శాఖకి ఫిర్యాదులు అందిస్తూ దేవస్థానం భూమిలో పరకాల మున్సిపాలిటీ వారు టెండర్ల ద్వారా పశువుల సంతను నడుపు విషయం గురించి నోటీసులు జారీ చేయడం జరిగింది. ఎట్టకేలకు నేటితో కుంకుమేశ్వర స్వామి దేవస్థానంకు చెందినదిగా తీర్పు రావడంతో పరకాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



# బి.సి రాష్ట్ర బంద్‌కు న్యాయవాదుల మద్దతు

- బి.సి రిజర్వేషన్ల సాధనకై రాష్ట్ర బందును జయప్రదం చేయండి
- తెలంగాణ ఉద్యమ లాగా బి.సి ఉద్యమాన్ని ఉధృతం చేయాలి
- వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షుల పిలుపు



**హనుమకొండ,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎందరో మహనీయుల త్యాగపలితంగా ప్రకటించిన బి.సి రిజర్వేషన్ల సాధనకై ఈ నెల 18 న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందును జయప్రదం చేయాలని వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణలు పిలుపునిచ్చారు. బి.సి ఐక్యకార్యాచరణ కమిటి పిలుపు మేరకు శుక్రవారం కోర్టు గేటు ముందు బి.సి జాక్ నాయకులతో కలిసి న్యాయవాదులు చేసిన ప్రదర్శనలో బందు జయప్రదం చేయాలని వారు మాట్లాడారు. బి.సి లకు కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను ఆధిపత్య కులాల వారు కుట్ర పూరితంగా అడ్డుకోవడం మానుకోవాలని, సామాజికన్యాయంలో బాగంగా విద్య , ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బి.సి లకు దక్కాల్సిన న్యాయమైన వాటాను అడ్డుకోవడం సరికాదని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించిన తరహాలో బి.సి రిజర్వేషన్ల సాధనలో కూడా ముందుంటామని అన్నారు. రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా శనివారం కోర్టు ముందు ఒకరోజు ధర్నా చేస్తామని, బందుకు సంఘీ భావంగా అమరవీరుల స్థూపం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ తీస్తామని తెలిపారు. ధర్నా, ర్యాలీ లో న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొని బి.సి రిజర్వేషన్ల సాధనలో బి.సి న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి బి.సి రిజర్వేషన్లను అమలు చేయడానికి కృషి చేసినా న్యాయపరమైన అడ్డంకులు వస్తున్నాయని, తెలంగాణలో బి.సి రిజర్వేషన్ల పెంపుకు పార్లమెంటులో బిల్లు పెట్టి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నపుడు బి.సి కులజనగణ చేపడుతామని మాట్లాడిన బిజెపి నేడు బి.సి రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు. దేశంలో 60 జనాభా కలిగిన కలిగిన బి.సి ఓట్లతో మూడవసారి గద్దెనెక్కిన బిజెపి బి.సి రిజర్వేషన్లను అడ్డుకుంటే గద్దెనెక్కించిన ఇచ్చిన బి.సి లే గద్దె దించుతారని హెచ్చరించారు. బి.సి ప్రధాని అని చెపుతూ బి.సి లను అణచివేయడాన్ని, హక్కులను కాలరాయడాన్ని బి.సి సమాజం తీవ్రంగా పరిగణించి రానున్న రోజులో బిజెపిని గద్దె దించడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అంబరీష్ రావు, తీగల జీవన్ గౌడ్, దయాల సుధాకర్, తాళ్ళపల్లి జనార్ధన్ గౌడ్, సిరిమల్ల అరుణ, విలాసాగరం సురేందర్ గౌడ్, గునిగంటి శ్రీనివాస్, పూసపల్లి శ్రీనివాస్, కూనూరు రంజిత్ గౌడ్, డేవిడ్, మైదం జయపాల్, సూరం నరసింహారావు, బండారి విక్రమ్, గంధం శివ, గుడిపాటి లక్ష్మి, బి.సి జాక్ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వడ్లకొండ వేణుగోపాల్, బి.సి సంఘాల నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, తమ్మల శోభారాణి, దాడి మల్లయ్య యాదవ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమానికి బీఆర్ఎస్ మద్దతు




**- బంద్ విజయవంతం చేయాలని పిలుపు**

**హనుమకొండ,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాష్ట్ర సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గారు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి త్యాగం, సర్వ వర్గాల కష్టాలపై ఆవేదన ఉన్నదని, ఆయన నేతృత్వంలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు గౌరవం, అవకాశాలు కల్పించబడినట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు కేవలం మోసపూరిత హామీలుగా మారాయని, రైతు, యువత, మైనార్టీలను కేవలం ఎన్నికల సమయంలోనే మోసం చేసినట్లు విమర్శించారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.బీసీ సమాజం ఇక నిశ్శబ్దంగా ఉండదు. స్థానిక సంస్థలు, చట్టసభల్లో రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమం చేస్తాం. ఓరుగల్లు వేదికగా బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గారు మాట్లాడుతూ బీసీ సంఘాలు పిలుపునిచ్చిన రేపటి తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు.బీసీ కులగణన, జనగణన వెంటనే చేపట్టాలని, సమాజంలో 60% ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని" ఆయన డిమాండ్ చేశారు."కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను అడ్డుకుంది. బీసీ ఉద్యమం మరో తెలంగాణ పోరాటంలా ఉండబోతుంది" అని హెచ్చరించారు.మాజీ జెడ్పీ చైర్మన్ సమ్మారావు గారు మాట్లాడుతూ "బీసీ ఉద్యమానికి అన్ని వర్గాల మద్దతు దక్కడం సంతోషకరం. రేపటి బంద్ ఫర్ జస్టిస్ విజయవంతం చేయాలి. బీసీలకు పార్టీల దయతో కాకుండా రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కావాలి" అని అన్నారు.బీఆర్ఎస్ లీగల్ సెల్ బాధ్యులు తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్ గారు మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్స్, జీవోలకు చట్టబద్ధత లేదు. సుప్రీం కోర్టు తీర్పులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగా బీసీలను మోసం చేస్తోంది.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు. బీసీ సమాజం త్వరలోనే సమాధానం చెబుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సదానందం, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, శోభన్, మాజీ ఎంపీపీ రఘు, మాజీ సర్పంచ్ నరెడ్ల శ్రీధర్, పెరికారి శ్రీధర్ రావు, పానుగంటి శ్రీధర్, మూటిక రాజు యాదవ్, సారిక, పోలపెల్లి రామ్మూర్తి, నీలం సుహాస్, దువ్వ కనకరాజు, ఎండి ఖలీల్, కోటేశ్వర్ రావు, తక్కళ్లపల్లి వినీల్ రావు, జానకీరాములు, చాగంటి రమేష్, సంపతి రఘు, బొల్లపెల్లి వీరస్వామి, మహమూద్, కోండ్ర శంకర్, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంత్ చారి, పస్తం అనిల్ కుమార్, రాసూరి రాజేష్, బొల్లు సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణ ఫర్టిలైజర్స్ సందర్శన నేషనల్ ఫర్టిలైజర్స్ కంపెనీ ప్రతినిదులు



**పరకాల, అక్టోబరు 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ ఎరువుల దుకాణం అరుణ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్, షాపును ఎన్ ఎఫ్ ఎల్ నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఎరువుల కంపెనీ ప్రతినిధులు ఆర్ ఎం వంశీకృష్ణ మరియు సేల్స్ ఆఫీసర్ శ్రీధర్ శుక్రవారం రోజున అరుణ ఫర్టిలైజర్ ను సందర్శించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రానికి యూరియాని సమృద్ధిగా సప్లై చేస్తూన్నారు.పరకాల నియోజకవర్గ రైతులు నేషనల్ ఫర్టిలైజర్స్ ప్రతినిదులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ తమకు యూరియా ని అందుబాటులో ఉంచాలని కోరుతూ శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## కటాక్షపూర్ శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని సందర్శించిన పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి





**ఆత్మకూరు అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పురావస్తు శాఖ సంచాలకులు ప్రొఫెసర్ అర్జునరావు కుతాడి గారు ఈ రోజు హనుమకొండ జిల్లాలోని కటాక్షపూర్ గ్రామంలో ఉన్న రాష్ట్ర రక్షిత కట్టడమైన శ్రీ రామలింగేశ్వర ఆలయాన్ని సందర్శించారు.ఆలయాన్ని పరిశీలించిన అనంతరం సంచాలకులు అక్కడి స్థితిగతులను, శిల్ప సంపదను, నిర్మాణ ప్రత్యేకతలను సమీక్షించారు. ఆలయ అభివృద్ధి, సంరక్షణ అంశాలపై పురావస్తు శాఖ సిబ్బందితో సమగ్రంగా చర్చించారు.భక్తులు, పర్యాటకులు ఆలయ చరిత్రను సులభంగా తెలుసుకునే విధంగా సైన్ బోర్డులు, వివరణాత్మక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, ఆలయ గోడలపై ఉన్న వైట్‌వాష్‌ను తొలగించి రసాయనిక శుద్ధి (కెమికల్ క్లీనింగ్) చేయాలని సూచించారు, తద్వారా పురాతన శిల్ప సంపద స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ, "ఆలయ అభివృద్ధికి అవసరమైన ఆర్థిక అంచనాలను సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిస్తాం. ఈ ఆలయ పునరుద్ధరణతో పర్యాటకాభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని" అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసంచాలకులు డాక్టర్ పి. నాగరాజు, ఎన్. నర్సింగ్ నాయక్, సంచాలకుల పి.ఏ. సాయి కిరణ్, గుడి పూజారి గందే సంపత్, గ్రామస్తులు నిమ్మల నాగరాజు, మత్తే వెంకటేష్, దేశవత్ రాజేందర్, అబ్దుల్ గఫూర్, వటుకుల రవీందర్ రెడ్డి, ఓన్నాల చిన్ని, మచ్చిక యాదగిరి, మారేపల్లి రవి, రాజన్న, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

**- గొర్రెల మందపై లారీ దూసుకెళ్లి 12 గొర్రెల మృతి**



**తొర్రూర్, అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):**తొర్రూర్ మండలంలోని మాటేడు గ్రామ శివారులో ఈరోజు ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొల్లం వీరయ్య తన గొర్రెల మందను మేతకు తీసుకెళ్తుండగా, వేగంగా వస్తున్న ఒక గ్రానైట్ లారీ గొర్రెల మందను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో 12 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో రెండు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. సంఘటన జరిగిన వెంటనే గ్రామస్థులు అక్కడికి చేరుకొని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్థానికులు రహదారిపై నిరసన వ్యక్తం చేస్తూ, బాధిత రైతుకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. లారీని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మేడారం ప్రాంగణ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాలు





**ములుగు అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం అభివృద్ధి పనులు మ్యాప్ ప్రకారం, ప్రణాళికాబద్ధంగా సాగాలని సూచించారు. ప్రతి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అభివృద్ధి పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని, పనులు సమయానికి పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఆర్అండ్‌బీ శాఖ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్, కాంట్రాక్టర్, ఎండోమెంట్ అధికారులు, పూజారులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బీసీ జేఏసీ బంద్‌ను విజయవంతం చేయండి

**- బిజెపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్**



**పరకాల, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రేపు అక్టోబర్ 18న బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపు మేరకు పరకాల మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతిస్తుంది. ఈ బంద్‌లో వ్యాపారస్తులు, విద్యావం తులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీసీలకు న్యాయం చేసిందే బిజెపి. బీసీ ప్రధాని, బీసీ ఉపరా ష్ట్రపతి, 27 మంది బీసీలను మంత్రులను చేసింది బిజెపి. బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధ హెూదా కల్పించింది బిజెపి. బీసీల సంక్షేమం కోసం కులగణన చేసి వారికి న్యాయం చేకూర్చేది బిజెపి నే అన్నారు.

## పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి కోట అరుణ్ కుమార్...



**కరీంనగర్,అక్టోబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ కి చెందిన కోట అరుణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి నుండి గ్రూప్ 2 ద్వారాఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కోట అరుణ్ కుమార్ బాల్య, విద్యాభ్యాసం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతి విద్యాపీఠం,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం, జమ్మికుంటలొ కొనసాగింది . తదనంతరం ఉన్నత విద్యాభ్యాసం, బి.టెక్ పూర్తి చేసి,పోటీపరీక్షలకు సన్నదం అయి మొదటగా 2018 లో వెలువడిన పంచాయతీ కార్యదర్శి ఫలితాల్లో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి,మళ్ళీ 2020 లో నుండి ప్రిపరేషన్ సాగిస్తూ ఈ మధ్యలో వెలువడిన గ్రూప్ 2 లో 161 ర్యాంక్ తో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా,గ్రూప్ 3 లో 468 ర్యాంక్ తో,గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు సాధించారు.గ్రూప్ 1 లో ప్రిలిమినరీ అర్హత సాధించినప్పటికీ,మెయిన్స్ లో ఆశించిన ఫలితాలు రాలేదు. రానున్న రోజుల్లో గ్రూప్1,సివిల్స్ లో ఉద్యోగం సాధించడమే లక్ష్యంగాకోట అరుణ్ కుమార్ కృషి చేస్తున్నారు. ఈ విజయం సాధించడంలో నా తల్లిదండ్రులు,నా కుటుంబ సభ్యులు,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో అలవర్చినక్రమశిక్షణ,దేశభక్తితో,సమాజానికి సేవ చేయాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు కొనసాగుతున్నానని కోట అరుణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# బీసీ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి : ఎమ్మెల్యే నాయిని

**• బీసీ జేఏసీ బంద్‌కి హనుమకొండ డీసీసీ పూర్తి మద్దతు**




**హనుమకొండ,అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరగబోయే "బంద్ ఫర్ జస్టిస్" కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు తెలిపారు. శుక్రవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు నాయిని రాజేందర్ రెడ్డి గారిని కలసి బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, బీసీ నేతలతో కలిసి బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ "బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం జరుగుతున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం బీజేపీ నైజం. ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు ఎ న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు ఇది," అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అఖిలపక్ష ప్రతినిధులు రాష్ట్రపతి, ప్రధానమంత్రిని కలవాలని పదేపదే విజ్ఞప్తి చేసినా, కేంద్ర ప్రభుత్వం సమయం ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని విమర్శించారు. "ప్రజల హక్కుల కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తోంది బీజేపీ," అని మండిపడ్డారు. హనుమకొండ జిల్లా ప్రజలందరూ, యువత, మహిళలు, సామాజిక సంస్థలు ఈ బంద్ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఈ నెల 23న జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయం కోసం చేసే యుద్ధం. అందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలి," అని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక సుమన్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్‌లు దాడి మల్లయ్య యాదవ్, వైద్యం రాజగోపాల్, నాయకులు శోభారాణి, యుగేందర్ యాదవ్, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...





**శంకరపట్నం,అక్టోబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతుల డిమాండ్ మేరకు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, గద్దపాక, తాడికల్, కేశవపట్నం గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. తూకాల్లో మోసాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. తేమ పేరిట కోతలు ఉండమన్నారు. రైతులకు నిర్ణీత గడువులోగా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని, ఈ మేరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. రైతులు ధాన్యం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తేమశాతం తక్కువగా ఉండేటట్టుగా ధాన్యాన్ని ఎండకు బాగా ఆరబోయాలన్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, తాడికల్, గద్దపాక,మెట్ పల్లి గ్రామాల సింగిల్ విండో అధ్యక్షులు మధుకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ నాయకుల బండారు తిరుపతి,మొలంగూరు సదానందం, కీసర తిరుపతి, శంకర్ రెడ్డి, తాడిచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బహద్దూర్ ఖాన్ పేట్‌లో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్...

- అందరికీ పక్కా ఇళ్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి





**కరీంనగర్,అక్టోబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండలం బహద్దూర్ ఖాన్ పేట్ లో పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నగరంలోని అన్ని డివిజన్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇస్తామని ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకుని భూమిఉండి అర్హత కలిగిన వారికి ఏదైనా కారణం చేత ఇల్లు మంజూరు కాకపోతే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.నియోజక వర్గానికి 3500 ఇళ్లు నిర్మించి ఇస్తామని కరీంనగర్ నియోజక వర్గంలో ఇంకా పూర్తి కాలేదని అర్హులకు అవకాశం ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు.లబ్ది దారులు ఆకుల రమ్య రవీందర్ కుటుంబసభ్యులకు నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల్ అధ్యక్షులు కంరెడ్డి రాంరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,గుర్రం బాపురెడ్డి,బూర్గు తిరుపతి గౌడ్,బుర్ర స్వామి గౌడ్,బుర్ర నారాయణ గౌడ్,కూర నరేష్ రెడ్డి,పల్ల ఆంజనేయులు,తప్పట్ల ఆంజనేయులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 62 మందికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.17.46 లక్షలు మంజూరు...

**- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**శంకరపట్నం,అక్టోబర్17పీసీడబ్ల్యూ న్యూస్):** శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 17లక్షల 46వేల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. 20 విడుతలో మంజూరైన ఈ చెక్కులను శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శంకరపట్నం మండలానికి ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ కింద 1005 మందికి 2,50,13,000 రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ పేదలను వైద్యపరంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తున్నదన్నారు.

## ఘనంగా శ్రీ విఘ్నేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ మహెూత్సవం

- పునరుద్ధరణ దాత అంబటి అర్చన -సంతోష్ రావు దంపతులు
- గోదావరిఖని ఐ.బి కాలనీలో అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అభిషేకాలు,పూజలు









**పెద్దపల్లి జిల్లా. 17 అక్టోబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఐ.బి. కాలనీలో గల శ్రీ విఘ్నేశ్వర భక్తాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ మహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ పునరుద్ధరణ దాత మరియు ఈ కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు అంబటి సరోజిని-మల్లికార్జునరావు ల కోడలు - కుమారుడు అర్చనా-సంతోష్ రావు అంబటి దంపతులు. భక్తుల అంకితభావంతో 26 సంవత్సరాల క్రితం స్థాపితమైన శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆలయాన్ని సొంత ఖర్చులతో నూతన రూపంలో పునరుద్ధరించాలని నిర్ణయించడం సంతోషంగా ఉందని కాలనీవాసులు పేర్కొన్నారు. ఆలయ నిర్వాహకులు, ఐ.బి. కాలనీ భక్తులు, ప్రజల ఆద్వర్యంలో ఈ వేడుకలు విశేష భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడు రోజుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా నిన్న శ్రీరామచంద్ర సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామివారి ఉత్సవమూర్తులతో నగరసంకీర్తన (పల్లకి సేవ) ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటాలు ఆడుతూ, భక్తి గీతాల మధ్య ప్రతి ఇల్లు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ఈ రోజు గోపూజ, గ్రామదేవతల పూజ, శతఘటాభిషేకం, వాస్తు పూజ, సుందరకాండ పారాయణం, మన్యుసూక్త సంపుటి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రేపు శనివారం మన్యుసూక్త సంపుటి హెూమం, హనుమాన్ మూలమంత్ర హెూమం, సుందరకాండ పారాయణ ముగింపు, మహాపూర్ణాహుతి అనంతరం అన్నప్రసాదం నిర్వహించబడనుంది అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ మహెూత్సవ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ శ్రీ ఏ. భాస్కర్ (ఐపీఎస్), సోమరపు లావణ్య-అరుణ్ కుమార్, కౌశిక లత-హరి, వొల్లాల సునీల-సురేష్ దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరశర్మ, శ్రీరాంబట్ల శివశర్మ, పీచర శ్రీనివాస్, డా. జగన్ మోహన్ రావు, గంట రవి, కొట్టె నరేష్, గంప శ్రీను, పల్లెర్ల సత్యనారాయణ, కూడికాల కృష్ణ, కె. సంపత్ రెడ్డి, ఏ. కొండల్ రెడ్డి, బూర్ల రమేష్ తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందాలి అని అన్నారు.

# రాకేష్ పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలి**

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ,**

**- కాంగ్రెస్ కార్యకర్త తోళ్ల రాకేష్ పై దాడి జరిగినా పట్టించుకోని ముగ్గురు మంత్రులు..?**

**- పోలీసుల ఎదుటే దాడి.. ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీస్ యంత్రాంగం**

**- దాడిచేసిన వారు, దాడికి గురైన వ్యక్తి ని స్టేషన్లోని ఒకే సెల్ లో వేయడంపై పలు అనుమానాలు**

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, తూరిగంటి అంజయ్య మాదిగ**







**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు తోళ్ల రాకేష్ మాదిగ పై హత్య చేసేందుకు మూకుమ్మడి దాడి చేసిన దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదుచేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరిగంటి అంజయ్య మాదిగ లతో కలిసి విజయ్ మాదిగ మాట్లాడుతూ... అక్టోబర్ 12న ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా వీడియోస్ కాలనీలో ర్యాలీలో ఉన్న తోళ్ళ రాకేష్ పై డోర్నకల్ కు చెందిన తాళ్లూరి గంగాధర్, చేకూరి శేఖర్, నున్నా రమణ, అభి మరి కొంతమంది కారులో వచ్చి ఒకేసారి మూకుమ్మడిగా హత్య చేసేందుకు దాడి చేశారని ఆరోపించారు. దాడిచేసే సమయంలో పోలీస్ వారు కూడా వచ్చారన్నారు. అందరినీ స్టేషన్ కు తీసుకువెళ్లారని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లో దాడి చేసినవారిని, దాడికి గురైన రాకేష్ ని అందరినీ ఒకే సెల్ లో వేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ సెల్ లో ఉన్నప్పుడు చంపుతామని బెదిరించారని తోళ్ల రాకేష్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడై ఉన్న రాకేష్ పై దాడి జరిగి 4 రోజులు అవుతున్నా, దాడి చేసిన సీసీ టివి ఆధారాలున్నా, జిల్లాలో కష్టపడి గెలిపించుకున్న ముగ్గురు మంత్రులలో ఎవరూ స్పందించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు ఎవరూ పరామర్శించకపోవడం, కనీసం ఫోన్ లో కూడా సంప్రదించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. తోళ్ల రాకేష్ కేవలం మాదిగ కులానికి చెందిన వ్యక్తి కాబట్టే అతనిని కాంగ్రెస్ మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదని విమర్శించారు. తోళ్ళ రాకేష్ పై గతంలో ఎటువంటి గొడవలు కానీ కేసులు కానీ లేవని స్పష్టం చేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీలో తిరగడం వల్లనే దాడి జరిగిందని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కార్యకర్తలను కాపాడుకునే విధంగా వెంటనే స్పందించి దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దాడిచేసిన వారు ఖమ్మం నగరంలో దర్జాగా తిరుగుతున్న పట్టించుకోవడంలేదని, వారిని వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల రాకేష్ దాడి విషయాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గాజుల నరసింహారావు, నగర అధ్యక్షులు తూరిగంటి రాము, నాయకులు బాకీ శ్రీను, చాగంటి నరసింహారావు, సూరంపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పత్తి వరి మిరప పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**కురవి అక్టోబర్ 17 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం మొగిలిచర్ల గ్రామంలో పంటల పరిశీలన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల పాల్గొన్నీ పత్తి పంటలు వరి పంటలు మిరప పంటలను పరిశీలించారు. పత్తి పంటపై కొత్తగా వచ్చిన కిసాన్ కపాస్ యాప్ గురించి రైతులతో చర్చించారు. 19.10.2025 నుంచి 24.10.2025 తేదీ వరకు వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర పత్తి పంట వేసిన ప్రతి రైతు వారి పంటను నమోదు చేయవలసిందిగా కోరారు అలాగే పత్తి రైతులు సీసీఐ వారికి అమ్మ తలుచుకున్నట్లయితే వారి వివరాలను స్లాట్ లో బుక్ చేసుకొని అమ్ముకోవచ్చని తెలియజేశారు దళారుల ప్రమేయం ఉండకుండా ఉండడానికి ప్రభుత్వ ఏర్పాటు చేసిన కిసాన్ కపాస్ ప్రతిపత్తి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు వ్యవసాయ విస్తరణ అధికారి రాజేశ్వరి చల్లగుండ్ల ప్రవీణ్, నీలం రమేష్, చల్లగుండ్ల మాధవరావు, వీరభద్రా చారి, నామ రామారావు, ఏపూరి వీరన్న, ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఇస్లావత్ రవీందర్‌కు నివాళులర్పించిన
# కిసాన్ పరివార్ టీం సభ్యులు

**● కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా పదివేల రూపాయలు క్వింటా బియ్యం, అందజేత**



**మహబూబాబాద్ జిల్లా సీరోల్ అక్టోబర్ 17(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం రూప్ల నాయక్ తండాలో, చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందిన ఇస్లావత్ రవీందర్ దశ దినకర్మకు ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి ననావత్ భూపాల్ నాయక్. విదేశాల్లో ఉన్న కూడా వెంటనే స్పందించి నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు,ఒక క్వింటా బియ్యం ను అందజేశారు.కిసాన్ పరివార్ సీరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విషు? నాయక్ , జిల్లా ఇన్చార్జ్, నియోజకవర్గ ఇన్చార్జిల చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు పదివేల నగదును,రైస్ ను అందజేసి కిసాన్ పరివార్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,భరోసా కల్పించారు. భవిష్యత్తులో కూడా ఇస్లావత్ రవీందర్ కుటుంబానికి అండగా నిలుస్తామని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ మండల ఇన్చార్జులు బానోత్ విషు? నాయక్, హరిబాబు,ఎడెల్లి వెంకన్న,వెంకటరమణ, తేజావత్ రామ్మూర్తి నాయక్, రవి నాయక్, బానోత్ శంకర్ నాయక్, రామ్మూర్తి, అశోక్,మహేష్,సాయికుమార్, డాక్టర్ అలీ,మూడు సోమాజి నాయక్ మల్లెపంగా విజయ్, జక్కుల యాకన్న,బొమ్మ చంద్రశేఖర్గ్రామ వాస్తవ్యులు ఇస్లావత్ వెంకన్న,వీరన్న,తేజావత్ వినోద్ నాయక్,తేజావత్ జితేంద్ర, తేజావత్ బాలాజీ నాయక్, ఇస్లావత్ దశరథ్,ఇస్లావత్ భీముడు నాయక్,ఇస్లావత్ కిరణ్ నాయక్ తండా పెద్దలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లకు కాంగ్రెస్ పూర్తి మద్దతు

**● డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు బంద్‌లో చురుకుగా పాల్గొనాలి: డా. జాటోత్ రామచంద్రనాయక్**



**మహబూబాబాద్ ,డోర్నకల్, ప్రతినిధిఅక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా అక్టోబర్ 18న జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.యొక్క బందులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యధికంగా చురుకుగా పాల్గొని బందును విజయవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ "బీసీలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ అంకితభావంతో పోరాడుతుంది. రేపు జరగబోయే రాష్ట్ర బంద్ కార్యక్రమాల్లో డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని, బీసీల హక్కుల కోసం పార్టీ చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేయాలి" అని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, ఎస్సీ-ఎస్టీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ తమ మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని బంద్ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



**ఉప్పల్ అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):**హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ లో దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల పూలతో, రంగ వల్లికలు తయారుచేసి, దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చారు. విజ్ఞాన్ జ్యోతి పాఠశాల చైర్మన్ వేములకొండ సోమశేఖర్ గౌడ్, ప్రిన్సిపల్ రేణుక మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయంగా అభివర్ణిస్తూ, పూర్వకాలంలో నరక చతుర్దశి రోజున, శ్రీ సత్యభామ శ్రీకృషులు, నరరూప రాక్షసుడు అయినటువంటి నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించి, రాజ్యంలో ఉన్నటువంటి ప్రజలందరిని దుఃఖాన్ని పోగొట్టిన శుభదినం దీన్ని పురస్కరించుకొని ప్రజలందరూ సంతోషాలతో దీపాలని వెలిగించి, ఆట,పాటలతో దీపావళి పండుగ చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పరకాలలో టి.జి.ఎస్.ఆర్.టి.సి ఆధ్వర్యంలో ప్రజా సర్వే




**పరకాల, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైసింగ్ విజన్- 2047 నాటికి భారతదేశం' ప్రజా సర్వేలో భాగంగా గురువారం పరకాల బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మరియు సూపర్వైజర్లు పాల్గొని, ప్రజలకు సర్వే క్యూ ఆర్ కోడ్/ https://www.telangana.gov.in/telanganarising/ వివరాలను తెలియజేశారు. ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలు, సలహాలను యాప్ ద్వారా నేరుగా ప్రభుత్వానికి పంపవచ్చని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రైజింగ్ విజన్- 2047లో రాష్ట్ర అభివృద్ధికి మనమంతా భాగస్వాములవ్వాలి. ప్రతి పౌరుడు తన అభిప్రాయాన్ని పంచుకోవడం ద్వారా భవిష్యత్ తెలంగాణ నిర్మాణంలో భాగస్వామి కావచ్చు," అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సిబ్బందికి ప్రజా సర్వే ప్రాధాన్యతను వివరించి, ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.




## సిటీ స్మాల్ కాసెస్ కోర్టు ఎన్నికల్లో విజయం సాధించిన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన చీఫ్ జస్టిస్ కుషా



**హైదరాబాద్ అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** సిటీ స్మాల్ కేసెస్ కోర్టులో జరిగిన జుడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షురాలుగా కే. శ్రీలత, ప్రధాన కార్యదర్శిగాఎస్. మహేశ్వరి, అసోసియేట్ అధ్యక్షులుగామహమ్మద్ ఇలియాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగాసి.హెచ్.భాను కిరణ్, కోశాధికారిగా ఆర్. అరుణాచలం, ఉపాధ్యక్షురాలుగాకె. సాయి శివాని, ఉపాధ్యక్షుడిగా కే. ప్రవీణ, ఉపాధ్యక్షుడిగా పి. మహేష్, సంయుక్త కార్యదర్శిగాకే. ప్రత్యూష, సంయుక్త కార్యదర్శిగా ఎస్. నాగరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అసోసియేషన్ బైలాస్ ప్రకారం ఉద్యోగుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని, సమష్టిగా ముందుకు సాగుతామని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులను చీఫ్ జడ్జ్ కే. కుషా, మరియు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే. శ్రీనివాస్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియ జేశారు.

## బీసీ రిజర్వేషన్ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి: నంది భట్టు నర్సింహ్మారాజు

**-నేడు తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన బిసి జేఏసీ**



**సంగారెడ్డి అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** జెండా అజెండాలను వదిలి రిజర్వేషన్ల సాధనకై బీసీ లందరూ ఐక్యంగా ఉద్యమించాలి సంగారెడ్డి జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులు నందిభట్టు నర్సింహ్మారాజు అన్నారు. 42 శాతం పి సి రిజర్వేషన్ల అమలుకై బీసీ ఐక్యవేదిక బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా భట్రాజు సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా హై కోర్టులో బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తీసుకురావాలని బీసీ జేఏసీ తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన సందర్భంగాఅక్టోబర్ 18న తలపెట్టిన తెలంగాణ బంద్ లో బీసీలందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి తెలిపారు. బీసీ సంఘాల పిలుపుమేరకు బీసీల హక్కుల సాధన కోసం సకల జనులకు పిలుపునిస్తుందని, సామాజిక న్యాయం సమానత్వం రాజ్యాధికారం బీసీలకు దక్కాలని కళాశాలలు, పాఠశాలు, విద్యార్థులు తెలంగాణ ఉద్యమకారులు బీసీ లందరూ బంద్ కు మద్దతు తెలపాలని న్యాయం కోసం పోరాటం చేయకపోతే రేపటి తరానికి అన్యాయం చేసిన వాళ్ళమవుతామని 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం చేయాలని బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం సంతోషమని ఈ సందర్భంగా నర్సింహ్మ రాజు అన్నారు.

# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెల్పూర్‌లో భారీ కంటి స్క్రీనింగ్

**● 250 మందికి పరీక్షలు,చూపు పొందిన వారిలో ఆనందం**





**హుజురాబాద్, అక్టోబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** చెల్పూర్: మానవత్వానికి అద్దం పట్టేలా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి చెల్పూర్ గ్రామంలో మరోసారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. శుక్రవారం రోజున చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన ఈ భారీ కంటి స్క్రీనింగ్ కార్యక్రమంలో దాదాపు 250 మంది గ్రామస్తులు పాల్గొని ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. **పూర్వ లబ్ధిదారుల సంతోషం:** ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశాలలో భాగంగా, గతంలో జయన్న ఫౌండేషన్ సౌజన్యంతో కంటి ఆపరేషన్ చేయించుకున్న పేషెంట్లు కూడా పోస్ట్-ఆపరేటివ్ చెకప్‌ల కోసం శిబిరానికి హాజరయ్యారు. వారికి డాక్టర్లు అవసరమైన పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా, ఆపరేషన్ చేయించుకున్న లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. "మాకు కళ్లు చాలా చక్కగా కనిపిస్తున్నాయి. స్పష్టమైన చూపును తిరిగిచ్చింది గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి. ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ చేయించడమే కాకుండా, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా మమ్మల్ని కంటికి రెప్పలా చూసుకున్నారు," అని వారు కృతజ్ఞతా భావంతో కొనియాడారు. వారి ఆనందం, సంతృప్తి ఈ కార్యక్రమం యొక్క విజయాన్ని తెలియజేశాయి. **ఉచితంగా ఆపరేషన్లు:** గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి చొరవతో, దృష్టి లోపంతో బాధపడుతున్న పేద ప్రజల కోసం జయన్న ఫౌండేషన్ ఉచిత కంటి ఆపరేషన్లను నిరంతరం నిర్వహిస్తోంది. కేవలం స్క్రీనింగ్ నిర్వహించడమే కాకుండా, శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించి, నాణ్యమైన వైద్య సేవలను పేదల చెంతకు చేరుస్తోంది. ఫౌండేషన్ అందిస్తున్న ఈ సేవలు సమాజంలో ఎంతోమందికి వెలుగునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో చెల్పూర్ గ్రామ ప్రజలు, జయన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.

# కరీంనగర్లో రసమయి దిష్టిబొమ్మ దగ్ధం...

**● రసమయి ఒక బ్లాక్ మెయిలర్. ● కెసిఆర్ నే బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర రసమయిది. ● ఎమ్మెల్యే కవ్వంపల్లి పై రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యల పట్ల భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు ● కరీంనగర్ సీపీ కి ఫిర్యాదు.. ● వైఖరి మార్చుకోకపోతే భౌతిక దాడులు తప్పవని తీవ్రంగా హెచ్చరించినజిల్లా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**





**కరీంనగర్,అక్టోబర్17(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వాట్సప్ వేదికగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నేడు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఒక పిచ్చి పట్టిన వాడిలా ప్రవర్తిస్తున్నాడని, మానకొండూరు నియోజకవర్గంలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక నియోజకవర్గంలో తన దుకాణం బంద్ అయిందని తెలుసుకొని మతిభ్రమించి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ కుటుంబ సభ్యుల పట్ల వాడకూడని అసభ్య పదజాలం ఉపయోగించి తిట్టడం ద్వారా సభ్య సమాజానికి రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ ఏం సందేశం ఇస్తున్నా రో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రసమయి బాలకిషన్ ఒక బ్లాక్ మెయిలర్ అని గతంలో టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే కేసీఆర్నే బ్లాక్మెయిల్ చేసి టికెట్ తెచ్చుకున్న చరిత్ర రసమయిదని అయినా మానకొండూరు నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేసి అధికారం అప్పచెపితే నియోజకవర్గంలో ఒక నియంతలాగా వ్యవహరించి కోట్ల రూపాయలు దండుకున్నాడని అరుణ్ కుమార్ ఆరోపించారు. గోసి గొంగడి నినాదంతో మానకొండూరు నియోజకవర్గంలో ప్రవేశించిన రసమయి బాలకిషన్ ఈరోజు వందల కోట్ల ఆస్తులు, ఫామ్ హౌస్ లు ఏ విధంగా సంపాదించుకున్నాడో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మానకొండూరు నియోజకవర్గంలో ల్యాండ్ మాఫియా ఇసుక మాఫియా ఆయన కనుసన్నల్లో నడిచాయని ఆయన గుర్తు చేశారు. రాసలీల చరిత్ర రసమయి బాలకిషన్ ది అని క్యాంప్ ఆఫీస్ లో, ఫామ్ హౌస్ లో జరిగిన కార్యకలాపాలన్నీ ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు. మానకొండూరు ప్రజలు రసమయి బాలకిషన్ ను తిరస్కరించి కర్రు కాల్చి వాతపెట్టినా ఇంకా సిగ్గు రాలేదని వలసవాద రాజకీయాలు చేస్తూ నియోజకవర్గంలో ఒక బఫున్ లాగా తయారయ్యాడని విమర్శించారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ హయాంలో జరగని అభివృద్ధి కేవలం రెండు సంవత్సరాల కాలంలో మానకొండూరు నియోజకవర్గంలో డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ హయాంలో జరుగుతున్నందుకు చూసి ఓర్వలేక రసమయి చేస్తున్న పిచ్చి చేష్టలు పరాకాష్టకు చేరుకున్నాయని ఇది ఇలాగే కొనసాగితే రసమయి బాలకిషన్ ను త్వరలో పిచ్చి ఆసుపత్రికి పంపించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో అనేకసార్లు రసమయి బాలకిషన్ మీద ఫిర్యాదు చేసినా ఇంకా తనకు బుద్ధి రాలేదని ఇకమీదట ఇది ఇలాగే కొనసాగితే భౌతిక దాడులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఈ విషయమై కరీంనగర్ పోలీస్ కమిషనర్ ను కలిసి కాంగ్రెస్ శ్రేణులు రసమయి బాలకిషన్ మీద కేసు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజుద్దీన్, శ్రవణ్ నాయక్, అబ్దుల్ రెహమాన్, సముద్రాల లక్ష్మణ్, జీడి రమేష్, దన్న సింగ్, కుర్రపోచయ్య, దండి రవీందర్, దీకొండ శేఖర్ బాబు, అస్తపురం రమేష్, పెద్ది తిరుపతి, సలీముద్దీన్, రాజ్ కుమార్, కనకం విద్యాసాగర్, నిహాల్, గాలి అనిల్, మంద మహేష్, బషీర్, షహెన్నా, మిరాజ్, కిరణ్, రాజ్ కుమార్, మహిళా నాయకురాలు యనమల మంజుల, కవిత, తిరుమల, లత, మమత, షబానా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42% రిజర్వేషన్ కోసం 18న తలపెట్టిన బంద్‌కు బిఎస్పి సంపూర్ణ మద్దతు!

**● సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం బీసీ సంఘాలు చేపట్టిన ఈ చారిత్రక పోరాటానికి బిఎస్పి పూర్తిగా అండగా నిలుస్తుంది.! ● బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు జనగం కేశవరావు.. ● 18న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేసి, బీసీల హక్కుల కోసం మన గొంతుకను బలంగా వినిపిద్దాం!**



**ములుగు అక్టోబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, అణగారిన వర్గాలందరూ ఏకతాటిపైకి వచ్చి, ఈ బంద్‌లో క్రియాశీలకంగా పాల్గొని, మన ఉమ్మడి శక్తిని దేశానికి చాటాలి. బి ఎస్పి కార్యకర్తలు, విద్యార్థి యువజన సంఘాలు, బీసీ సోదర సోదరీమణులు... రాష్ట్రంలో ఉన్న ప్రతి బహుజన పౌరుడు ఈ బంద్‌లో భాగస్వామి కావాలి. మన ఉనికిని, మన హక్కులను నిరూపించుకోవాలి!"మనం పోరాడకపోతే, మన హక్కులు కేవలం కాగితాలకే పరిమితం అవుతాయి."పోరాట దినం: అక్టోబర్ 18, 2025 సాధించేవరకు పోరాటం ఆగదు! అని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు జనగం కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు

# భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**






**హన్మకొండ,అక్టోబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రతా ప్రమాణాలను పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ విక్రయదారులకు సూచించారు. దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయము లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్పని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవా లని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతి లేకుండా బాణ సంచా వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకో బడుతాయని అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టాస్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనీఖీ నిర్వహిస్తారని ఎవరైన అనుమతులు లేకుండా బానసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్ర మత్తంగా వుండాలని ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర, జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, రేమాండ్ బాబు, శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవి, ఈ, ఎస్పీ శుభంతో పాటు ఏసీపీ జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావులు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఏరుగట్ల డబల్ బెడ్‌రూమ్ బాధితులకు న్యాయం చేయండి

- **జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు**
- **ఫిర్యాదుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్**
- **బాధితులకు న్యాయం చేస్తానని హామీ**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం, పెనుబల్లి మండలం, ఏరుగట్ల గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ నాయకులు గళమెత్తారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. బీజేపీ బృందం విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూమ్స్ కోసం ఎవరైతే తమ స్థలాలను ఇచ్చారో, ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ డబుల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా కేవలం అర్హులైన లబ్ధిదారులకే అందజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తేలితే, వాటిని వెంటనే రద్దుచేసి, అర్హులకు కేటాయిస్తామని కలెక్టర్ బీజేపీ బృందానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కూడా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు కలెక్టర్‌ను ప్రత్యేకంగా కోరారు. ఇదే విషయంపై బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో కూడా ఫిర్యాదు చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర రావుకి, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్కి ఫిర్యాదు అందించగా, వారు ఇరువురు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు విజయరాజ్, మండల అధ్యక్షుడు బుర్ర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరిణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్, పర్సా రాంబాబు, ఏరుగట్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ హైస్కూల్లో హరిత దీపావళి వేడుకలు




**● కాలుష్య రహిత పర్యావరణం కోసం హరిత దీపావళి**




**హన్మకొండ,అక్టోబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు పర్యావరణ మిత్ర/ ఎన్జీసీ యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ మన భారతీయులు జరుపుకునే అనేక పండుగలలో అత్యంత భక్తి శ్రద్ధలతో విశిష్టమైన పూజాదికాలతో, దీపాల వరుసలతో దీపాలు వెలిగించి నిర్వహించుకునే అతి పెద్ద పండుగ దీపావళి అని ఈ దీపాల పండుగను కాలుష్య రహిత దీపావళిగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి పండుగ సందర్భంగా ప్రమాద కరమైన రసాయనాలు బేరియం, సల్ఫర్ నైట్రేట్, ఆర్ సెనిక్ మెగ్నీషియం, సోడియం, సీసం తదితరాలతో కలిపిన బాణసంచా కాల్చడం వలన హృద్రోగాలు, మూత్రపిండ వ్యాధులు, మెదడుతో పాటు దేహంలోని ప్రతి అవయవం పైన దుష్ప్రభావాలు చూపుతాయి, టపాసులు పేల్చినప్పుడు 160 -200 డిసిబుల్ల శబ్దాలు వెలువడి చెవుల్లోని కర్ణభేరి దెబ్బ తినడం గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని ఈ టపాసులు కాల్చడం వలన శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో స్వచ్ఛమైన గాలి లభించక ప్రజలందరూ శ్వాసకోశ ఇబ్బందులు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు గురవుతున్నారని గాలి కాలుష్యం వల్ల మానవాళికే కాక జంతువులు పక్షులకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కాబట్టి ప్రమాదకర రసాయనాలు వాడని హరిత టపాసులు కాల్చి కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని తెలిపినారు. మన మిత్రులు, బంధువులు చుట్టుపక్కల వారికి ఈ విషయాలు తెలియజేసి బాణసంచా కాల్చని హరిత దీపావళి జరుపుకోవాలని విద్యార్థులకు తెలిపినారు. మన పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాల కావున గత 30 సంవత్సరముల నుండి పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపట్టి జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో సుమారు 60 వేల అవార్డులు పొందడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఐదుగురు కేంద్ర మంత్రులు ఇద్దరు గవర్నర్లు ఇద్దరు ముఖ్య మంత్రులచే అవార్డులు తీసుకున్న భారతదేశం లోనే ఏకైక పాఠశాలగా మన పాఠశాల గుర్తింపు పొంది నదని పర్యావరణ మిత్ర అవార్డు జాతీయ స్థాయిలో 6 సార్లు తీసుకున్నామని తెలిపినారు ఈ సందర్భంగా విద్యార్థులు దీపాలు వెలిగించి పూలతో పాఠశాలను అలంకరించి హరిత దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, రాధా కుమారి అరుణ ,సిహెచ్ సంధ్య ,జీ సంధ్య సిహెచ్ సుచిత్ర ,ప్రవళిక, సరిత సుధారాణి, భవాని ,వెంకటేశ్వర్లు, ప్రవీణ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- నాణ్యతతో వసతి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా లక్ష్యం
- నగరంలో త్రాగునీటి పనులకు 220 కోట్లు మంజూరు
- ప్రజల అంగీకారంతోనే రోడ్డు వెడల్పు పనులు
- ముస్తఫానగర్ బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోకపోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగునీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు. మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు. భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇ లు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలం

- శతాబ్ది ఉత్సవ సభకు భారీగా జన సమీకరణ
- రైతు సంఘం సమావేశంలో గోవిందరావు




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అష్టకష్టాలు పడి రైతులు పండిస్తున్న వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. పాలకుల వైఖరి, సహకరించని ప్రకృతి నడుమ వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా ఏ పంటకు కనీస మద్దతు ధర లభించలేదని ఆరోపించారు. గతేడాది నుంచి వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. ఈ ఏడాది పత్తి దిగుబడి కనిష్ట స్థాయికి పడిపోయిందని ఎకరాకు క్వింటా నుంచి రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని ఆన్లైన్ బుకింగ్ పద్ధతిని రద్దు చేయాలని క్వింటాకు రూ.10075 మద్దతు ధర చెల్లించాలని గోవిందరావు డిమాండ్ చేశారు. గతేడాది సన్న ధాన్యానికి చెల్లించాల్సిన బోనస్ ఇంత వరకు చెల్లించలేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బోనస్ ను విడుదల చేయాలన్నారు. వరుసగా వస్తున్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామం యూనిట్ గా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిసారి రైతాంగ జపం చేస్తున్నాయి తప్ప ఆచరణలో రైతులకు చేస్తున్నది ఏమి లేదని గోవిందరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు భారీ సంఖ్యలో రైతులను సమీకరించాలని రైతు సంఘం జిల్లా సమితి సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో రైతు సంఘ బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, బాగం ప్రసాద్, మామిళ్ల సుదర్శన్రెడ్డి, అమరనేని వీరభద్రం, నల్లమోతు నర్సింహారావు, దొబ్బల కృష్ణ, వెంకటనర్సయ్య, చింతల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనాదిగా వస్తున్న సంస్కృతి






- భీమన్న దేవాలయ పూజలకు విశేష స్పందన
- వేల మందికి అన్నదానం చేసిన ఓరియంట్ అదాని సిమెంట్ అధికారులు.
- అందరినీ ఆకట్టుకున్న గిరిజన గుస్సాడీ నృత్యాలు.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** అనాదిగా వస్తున్న గిరిజన సంస్కృతిని మరిచిపోని విధంగా ప్రతి సంవత్సరం అటవీ ప్రాంతంలో అట్టహాసంగా గిరిజనులు వారి ఆరాధ్య దైవమైన భీమన్న దేవుని ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. వందల సంవత్సరాల నాటి దేవాలయం ఇది. భీమన్న దేవునికి గల ప్రత్యేకత ఆనాటి గిరిజన పెద్దలకే భీమన్న దేవుని చరిత్ర తెలుస్తుంది. ఇప్పుడున్న కాసిపేట మండలం, దేవాపూర్ గ్రామపంచాయతీ లో దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ఏర్పడక ముందు గల చరిత్ర ఇది. తిర్యాని, ఎగండి నుండి సోనాపూర్, దేవాపూర్ అడవి మార్గం ద్వారా స్వల్పల వాగు, చింతగూడెం, మందమర్రి కి గుట్టల ప్రాంతం నుండి గిరిజనులు కాలినడకన వెళ్లేవారు. ఈ గ్రామాలలో పండించిన చిరుధాన్యాలను, అటవీ ఉత్పత్తులను మందమర్రిలో విక్రయించి వచ్చిన సొమ్ముతో వారికి కావలసిన సరుకులను కొనుగోలు చేసి తిరిగి ఇదే మార్గం ద్వారా వెళ్లే వారిని ఇలా వెళుతున్న సమయంలో అడవిలో ఒక పులి కొంతమంది గిరిజనులకు రహదారిలో కనపడి భయభ్రాంతులకు గురి చేయడంతో అప్పటి ఆ గిరిజనులు వారి ఆరాధ్య దైవమైన భీమన్న దేవుని తలుచుకుంటూ మా ప్రయాణం పెద్దపులి బారిన పడకుండా చూడాలని కోరుకున్నట్లు గిరిజన పెద్దలు ఈ విషయాన్ని తెలిపారు. వారు కోరుకున్న ప్రకారం పెద్దపులి వారికి ఎలాంటి అపాయం తలపెట్టకపోవడంతో సల్ఫల వాగు ప్రాంతంలో భీమన్న దేవాలయాన్ని నెలకొల్పినట్లు వారు పేర్కొన్నారు. ఆనాటి నుండి దీపావళికి ముందు భీమన్న దేవాలయ పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ఏర్పడక ముందు నుండి గిరిజనుల ఆరాధ్య దైవమైన భీమన్న దేవాలయంలో పూజలు నిర్వహిస్తూనే ఉన్నారు. ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ఏర్పడిన అనంతరం ఆనాటి కర్మాగారం అధికారులు భీమన్న దేవాలయం పూజలకు సహకరిస్తూ ఆచరణలో ఉన్న వారి సంస్కృతిని వెలికి తీశారు. ఆనాటి నుండి నేటి వరకు కొనసాగిస్తున్న వారి పూజలకు అధికారులు వారికి తోచిన విధంగా సహాయం చేస్తూనే వస్తున్నారు. మంచిర్యాల నుండి మందమర్రి, కాసిపేట, దేవాపూర్ వరకు రహదారిని ఏర్పాటు చేశారు. మండలంలోని కొండాపూర్ ( యాప ), దేవాపూర్ మధ్యలో గల సల్ఫల వాగు ప్రక్కనే భీమన్న దేవాలయం ఉండటం రహదారికి అతి సమీపంలోని భీమన్న దేవాలయం ఉండటం వచ్చిన భక్తులకు గిరిజనులకు అధికారులకు ఆలయాన్ని సందర్శించేందుకు అనువైన ప్రదేశంలో ఉండటం విశేషం. భీమన్న దేవాలయంలో గిరిజన సంస్కృతి ప్రకారం గుస్సాడీ నృత్యాలను ప్రదర్శిస్తారు. ఈ దృశ్యాలను తిలకించినవారు వారి ఆటపాటలు చూపర్లందరినీ ఎంతో ఆకట్టుకునే విధంగా ఉండటం ఆనందదాయకం ఉందని అన్నారు.సి కె బిర్లా నుండి దేవపూర్ సిమెంట్ కర్మాగారాన్ని అదాని గ్రూప్ కొనుగోలు చేసిన అనంతరం మొట్టమొదటిసారిగా జరుగుతున్న భీమన్న దేవాలయం పూజలు. ఈ పూజలకు అదాని ఫౌండేషన్ తరపున దండారి కార్యక్రమాలకు 1,50,000 వెచ్చించి వారి కార్యక్రమాలను హట్టహాసంగా నిర్వహించారు. ఓరియంట్ అదాని సిమెంట్ అధికారులు వేల మంది గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కర్మాగారం యూనిట్ హెడ్ బాలగిరిధర్, హెచ్ ఆర్ డి ఆనంద కులకర్ణి, నరేందర్ జాన్నే, లైజనింగ్ అధికారి తిరుపతి, మరియు ఓరియంట్ అదాని కర్మాగారం ఉద్యోగులు బొల్లు రమణారెడ్డి, దేవాపూర్, మద్దిమడ మాజీ సర్పంచులు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# భారీ బహిరంగసభకు సిపిఐ శ్రేణులను సిద్ధం చేయండి

- 60 రోజుల పాటు వాడవాడలా శతాబ్ది ఉత్సవ ప్రచారం
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభకు సంబంధించి పార్టీ క్యాడర్ ను సిద్ధం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ఖమ్మం నగరంలోని ప్రతి ఇంటికి శతాబ్ది ఉత్సవాల సందేశాన్ని అందించాలన్నారు. సిపిఐ నగర సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో నగర కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ... వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో అనేక పోరాట విజయాలు ఉన్నాయని వాటన్నింటిని నేటి తరానికి తెలియజేయాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మహోత్తర పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ వేదికగా నిలిచిందని నాటి సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం నుంచి నిన్న మొన్నటి తెలంగాణ ఉద్యమం ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం వరకు కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలిచిందన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సిపిఐ పోరాట గుర్తులు ఉన్నాయని యావత్ చరిత్రను నేటి తరానికి తెలియజేసే లక్ష్యంతో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంతో పాటు 40 దేశాల నుంచి విదేశీ కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరయ్యే ఈ సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సురేష్ కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 42% రిజర్వేషన్ కొరకు బందు పిలుపు



**గంగాధర సెప్టెంబర్ 17 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంచొప్పదండి నియోజకవర్గం ప్రజలకు తెలయచేయునది ఏమనగాతెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని ఈనెల 18వ తేదీన అంటే రేపు తెలంగాణ బందుకు బీసీ సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే ఈ బందుకు మద్దతు తెలుపుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు గౌరవ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు పిలుపుమేరకు చొప్పదండి నియోజకవర్గం లో అన్ని షాప్స్ అన్ని కళాశాలలు బందుకు మద్దతు తెలుపుతూ ఈ బందును విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు అలాగే బీసీ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బీసీ, SC,ST,మైనారిటీ సోదరులు పాల్గొని ఈ బందుకు సహకరించగలరని కోరుతున్నాం. కొప్పుల వెంకటేష్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ చొప్పదండి నియోజకవర్గం.

# గంగాధర గోపాలరావుపల్లికి చెందిన వ్యక్తి అదృశ్యం

**గంగాధర అక్టోబర్ 17 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గోపాలరావు పల్లికి చెందిన రాసూరి శంకరయ్య తండ్రి పాపయ్య, వయస్సు 53 సంవత్సరాలు, కులం మున్నూరుకాపు చెందిన వ్యక్తి అప్పుల బాధలు భరించలేక నిన్న 16/10/2025 ఉదయం 10 గంటలకు పనికి వెళ్తున్నాను అని చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు, తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర SI వంశీకృష్ణ గారు తెలిపారు.



# ఎంఐఎం సభ్యత్వ నమోదును పరిశీలించిన గులాం అహ్మద్ హుస్సేన్...





**జగిత్యాల అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసర్ అర్ఫాత్ సూచనల మేరకు శుక్రవారం జగిత్యాలకు చేరుకొని ఎంఐఎం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పరిశీలించారు. స్థానిక ఎంఐఎం పార్టీ నాయకులతో పార్టీ సభ్యత్వ నమోదు అంశాలను, చర్చించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్గ విభేదాలకు, తావు లేకుండా కలిసికట్టుగా సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు పూర్తయ్యాక త్వరలో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. సభ్యత్వ నమోదుకు సంబంధించిన అంశాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి, ఇంచార్జ్ యాసర్ అర్ఫాత్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రజియుద్దీన్, నాయకులు సుమేర్ ఆజాద్, ఫజల్ బేగ్, ఆమెర్, ఇలియాజ్, నౌమాన్, రెహాన్, వాజిద్, ఫయాజ్ అలీ, ఇక్రామ్, తౌసిఫ్, ఆయన్, సోహైల్, ఛాన్, ఘనీ రహ్మాన్, హుస్సేన్, అసిఫ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ సమయ స్ఫూర్తితో మహిళకు తప్పిన ప్రమాదం

**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు ప్రమాదం తప్పింది. వివరాలలోనికి వెళితే తొర్రూరు బస్టాండ్ నుండి మార్కెట్ రోడ్ లో ప్రయాణిస్తున్న ఆటో ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ కొంగు ఆటో ఎడమ చక్రంలో ఇరుక్కుపోవటంతో డ్రైవర్ వెంటనే రోడ్డు మీదనే ఆటో ఆపటం జరిగింది. ఎవరు చూడక అలాగే కొద్ది దూరం ప్రయాణిస్తే కొంగు పూర్తిగా చక్రంలో ఇరుక్కుపోయి మహిళ కిందపడే అవకాశాలు ఉన్నాయని ఆటో డ్రైవర్ సమయస్ఫూర్తితో ఆటోను నిలిపివేయడం వల్ల మహిళకు ప్రమాదం తప్పిందని స్థానికులు ఆటో డ్రైవర్ సమయస్ఫూర్తితో నడపడంతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడం ఆటోలో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయని మహిళలు ఎవరైనా సరే ద్విచక్ర




వాహనాలపై ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు వారి కొంగును దగ్గరగా ఉంచుకుంటే ప్రమాదాలు జరగవని స్థానికులు పేర్కొన్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆటోను వెంటనే నిలిపివేసినందుకు డ్రైవర్ను స్థానికులు అభినందించారు.

# ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లు పట్టివేత

**రామడుగు అక్టోబర్17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలం మోతే వాగు వన్నారం వాగు ప్రాంతాల నుండి ఇసుకను అక్రమంగా తవ్వి వివిధ గ్రామాలకు తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం రోజున 17-10-2025 న రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రాజు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్ల పై FIR నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఎస్సై రాజు మాట్లాడుతూ అదేవిధంగా, ప్రజలకు హెచ్చరికగా మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తవ్వడం లేదా రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




# గంగాధరలో అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని డికొన్న లారీ




**గంగాధర అక్టోబర్ 17 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఈరోజు అనగా 17/10/2025 అందాద మధ్యాహ్నం 12 గంటల సమయంలో. శ్రీ రాధా రాణి రోడ్ లైన్స్ ట్రాన్స్ ఫోర్ట్స్ సంస్థకు చెందిన హర్యానా రాష్ట్రానికి చెందిన HR 38 AF 9263 అనే నెంబర్ కలిగిన ఒక పెద్ద కంటైనర్ దారి తెలియక అదుపు తప్పి అచ్చంపల్లి నుండి ఘర్షకుర్తి వైపు వస్తూ రోడ్ పైన ఉన్న కరెంట్ వైర్స్ ను తెంపుకుంటు వెళ్లి కల్వకోట సత్యనారాయణ ఇంటి గోడను బలంగా ఢీకొంది.దానితో గోడ పూర్తిగా ధ్వంసం అయ్యినది పక్కనే ఉన్న విద్యుత్ స్థంభంను కూడా డికోట్టడంతో స్తంభం పూర్తిగా విరిగిపడినది . విద్యుత్ స్తంభం, వైర్లు ధ్వంసమై భారీ నష్టం జరిగింది. లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.డ్రైవర్ వివరాలు తెల్సుకోగా అతని పేరు సబీర్ గా తెలిసింది డ్రైవర్ను బయటకు తీసి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యుత్ స్థంభం విరిగిపోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన గంగాధర SI వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరిగేలా పర్యవేక్షించాలి

**• ఈ పంట నమోదు సక్రమంగా జరగాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిర**

**కర్నూలు అక్టోబర్17(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉల్లి పంట పక్వానికి వచ్చిన తర్వాతనే కోత జరిగేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖరీఫ్ సీజన్ లో వేసిన ఉల్లి పంటకు సంబంధించి గ్రామాల వారిగా పంట కోత షెడ్యూల్ మరియు వాటిని మార్కెటింగ్ చేసే విధానం పై మరియు రబీ సీజన్ లో వేసే పంటల ప్రణాళిక పై రైతులకు అవగాహన కల్పించే అంశం పై గ్రామ,మండల స్థాయి, డివిజన్ స్థాయి వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో నాటిన ఉల్లి పంటకు సంబంధించి, పంట కోత ఒకేసారి జరిగి, మార్కెట్ కి తీసుకుని రాకుండా, 110- 120 రోజులు దాటిన తర్వాతే పంట కోత తీసే విధంగా వ్యవసాయ,ఉద్యాన శాఖల అధికారులు పర్యవేక్షించాలన్నారు. కోత కోసిన వెంటనే మార్కెట్ కి తీసుకొని రాకుండా ఉల్లిగడ్డ ను పొలంలో బాగా అరబెట్టడం వలన గడ్డల నిల్వ




సామర్థ్యం పెరుగుతుందని, అదే విధంగా గ్రేడింగ్ కూడా చేసుకునే విధంగా చూడాలని సూచించారు. ఆ విధంగా కాని పక్షంలో, నాణ్యత దెబ్బతిని మార్కెట్ లో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుందన్నారు.ఈ అంశం పై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఉల్లి కి సంబంధించి మన రాష్ట్రం లోను, ఇతర రాష్ట్రాలలోను మార్కెట్ ధరలు పరిశీలించి, గ్రామాలలోని రైతులకు వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘముల ద్వారా మార్కెట్ చేసే విధంగా వాటిని బలోపేతం చేయాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో నాసిరకమైన విత్తనం వేసే ప్రాంతాలలో, అధిక దిగుబడి నిచ్చే మేలు రకాలను ప్రోత్సహించాలని, వాటి ద్వారా గడ్డ నాణ్యత తో పాటు, అధిక దిగుబడి రావటం ద్వారా రైతులకు అధిక ఆదాయం వస్తుందనని సూచించారు. రబీ సీజన్ లో విత్తన ఉత్పత్తి లో బాగంగా, నేషనల్ హార్టికల్చరల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వారి వద్ద ఉన్న మెరుగైన రకాలను ఆయా గ్రామాలలో గుర్తించిన రైతులకు ఇచ్చి విత్తన ఉత్పత్తిని చేపట్టాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు.నీటివనరుల కింద సాగు అయ్యే పంటలకు డ్రిప్ ఇరిగేషన్ పెట్టించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండల అధికారులతోనూ, రైతు సేవ కేంద్రాలలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ ఉద్యాన శాఖ సహాయకులతో ఆయా గ్రామాలలో వేసే పంటల సరళి పై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఈ పంట నమోదు సక్రమంగా జరగాలని, ప్రతి రైతుతో క్రాప్ ఇన్సూరెన్స్ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ముందుగా మీటింగ్ కు హాజరైన నేషనల్ హార్టికల్చరల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ అధికారి శరవణన్, ఉద్యాన పరిశోదన స్థానం నుండి వచ్చిన శాస్త్రవేత్తదీపిక రెడ్డి మరియు నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి రాబోయే రోజులలో ఉల్లి పంట పై చేపట్టవలసిన సాంకేతిక పద్ధతుల గురించి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణా రెడ్డి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్, విజిలెన్స్ ఏఓ,విఅండ్ఈ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నాటి, డ్రిప్ సిస్టంను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి...








**కరీంనగర్ టౌన్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్డు లోని మస్జిద్ ఎ అఫ్జల్ బియాబని మజీద్, ముస్లిం గ్రేవ్ యార్డ్ లో చెట్లు నాటి, డ్రిప్ సిస్టంను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మసీదు మెంబర్స్ తో కలిసి ప్రారంభించారు. చెట్లను కాపాడాలని ఈ ప్రాంతంలో చెట్లను నాటడం ప్రాణాళిక బద్దంగా అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. మసీదు ప్రాంతంలో చెట్లను భారీగా పెంచాలని సూచించారు. గ్రేవ్ యార్డ్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. నదీముద్దీన్ సిద్ధిక్వి, ఖాజా అలీముద్దీన్ నిజామి, సైద్ షా మహమ్మద్ ఖ్వాద్రి, సమద్ నవాబ్, అబ్దుల్ సమీ పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు**

**కడప 17(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.టపాసుల విక్రయదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:




జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు సూచించిన బహిరంగ ప్రదేశాలలో, వారికి కేటాయించిన ప్రాంతంలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకుని నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు.లైసెన్స్ పొందిన పర్మనెంట్ గోడౌన్ లు, లైసెన్స్ పొందిన పర్మనెంట్ షాపులు, లైసెన్స్ పొందిన టపాసుల తాత్కాలిక విక్రయ షాపులు తూచా తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు చేశారు.షాపుకు, షాపుకు మధ్య నిర్దేశించిన దూరం తప్పనిసరిగా పాటించాలి.ప్రతి టపాసుల విక్రయ షాపులోనూ నీరు, ఇసుక, అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.బాణ సంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా, తయారుచేసినా వాటిని వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటువంటి వారి పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ా వ ళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుగుపుకోవాలని, టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.